తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
13 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 315
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## మీ పార్టీ మాట తప్పింది..

### పొన్నం గాంధీభవన్ వద్ద దీక్ష చేయాలి
### పొన్నం ప్రభాకర్ దీక్షపై బండి సంచలన వ్యాఖ్యలు



తరంగాలు-హైదరాబాద్,

మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌లపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ విరుచుకుపడ్డారు. పొన్నం.. మీ పార్టీ మాట తప్పినందుకు గాంధీభవన్ వద్ద దీక్ష చెయ్యి.. కేసీఆర్ 10 ఏళ్లపాటు అరిగోస పెట్టినందుకు తెలంగాణ భవన్ -మిగతా 2 లో

## కవితకు చుక్కెదురు

### సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్
### తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు



తరంగాలు-న్యూఢిల్లీ,

:

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని -మిగతా 2 లో



## గత పదేళ్లుగా దేశాభివృద్ధికే అంకితమయ్యాం

- అవినీతి నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చాం
- దర్యాప్తు సంస్థల దుర్వినియోగం సత్యదూరం
- రాజకీయనేతల విచారణ కేసులు 3శాతం మాత్రమే
- ప్రదాని మోడీ స్పష్టీకరణ

తరంగాలు-న్యూఢిల్లీ,

లోక్‌సభలో భాజపా వరుసగా రెండుసార్లు మెజార్టీని సాధించి ఏర్పాటు చేసిన తమ ప్రభుత్వం ఈ దేశాభివృద్ధి కోసమే ఉపయోగించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ, అంతకుముందు కాంగ్రెస్ -మిగతా 2 లో

# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు



- ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి
- ధరలు తగ్గించి, తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు
- రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- మంచినీటి సరఫరాలో నియంత్రణ పాటించాలి
- ఎక్కడిక్కడ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి
- సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

తరంగాలు-హైదరాబాద్,

రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పాఉట, వారిని మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, -మిగతా 2 లో



# రాముడు అందరివాడు

- రాముడికి బరాబర్ మొక్కుదాం..
- తెలంగాణ సీఎం మైక్ వీరుడు
- ఏది పడితే అది మాట్లాడుతాడు
- పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది కేసీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తరంగాలు-హైదరాబాద్,

శ్రీరాముడితో మనకు పంచాయితీ లేదు.. ఎందుకంటే రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు. రాముడికి బరాబర్ మొక్కుదాం.. కానీ బీజేపీని మాత్రం పండబెట్టి తొక్కుదాం.. ఓడిద్దాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపోళ్లకు ఎందుకు ఓటేయాల్నో నాకు తెల్వదు. 10 ఏండ్లలో అన్ని పిరం చేశారు మోదీ. ఇవాళ దేశంలో మోదీని ప్రియమైన ప్రధాన మంత్రి అంటలేరు.. పిరమైన ప్రధాని -మిగతా 2 లో



## చంపితే సింహాన్నే చంపుతా

- పిల్లులను, కుక్కలను చంపను
- రజత్ శర్మ అదాలత్‌లో రేవంత్ వ్యాఖ్యలు

తరంగాలు హైదరాబాద్,

తాను పిల్లులను, కుక్కలను చంపనని, చంపితే సింహాన్నే చంపుతానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండియా టివిలో నిర్వహించే ఫేమస్ టాక్ షో 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ఢిల్లీకి వెళ్లిన ఆయన ఈ కార్యక్రమంలో -మిగతా 2 లో

## నాడు కన్నబిడ్డలను హతమార్చి.. నేడు ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య



తరంగాలు-మహబూబాబాద్

గత నెలలో తమ కుమార్తెలను హతమార్చిన తల్లిదండ్రులు ఉరి వేసుకుని ఆత్మహత్యకుపాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని అంకన్నగూడేనికి చెందిన పి.అనిల్(26), దేవి (22).. గ్రామానికి సమీపంలోని అడవిలో ఉరి వేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గత నెల 10న తమ కుమార్తెలు లోహిత (2), జస్విత(1)కు పాలలో విషం కలిపి హత్య చేశారని వారిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. -మిగతా 2 లో



## మాదిగలను విస్మరించిన కాంగ్రెస్

### వారికి ప్రాధాన్యం తగ్గిందన్న మందకృష్ణ

తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ పార్టీ మాదిగలను అణగదొక్కుతున్నదని కాంగ్రెస్ పార్టీ తీరుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెసు -మిగతా 2 లో

## సెల్ ఫోన్ గొడవలతో ఇద్దరి ప్రాణాలు బలి

### మనస్తాపంతో యువతి ఆత్మహత్య
### తండ్రిని హత్యచేసిన తనయుడు



తరంగాలు-మంచిర్యాల,

సెల్‌ఫోన్ గొడవులు ఇద్దరి ప్రాణాలు బలిగొన్నాయి. సెల్‌ఫోన్ రిపేరు చేయించలేదని ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా, సెల్‌ఫోన్ గొడవలో ఓ యువకుడు తండ్రినే హతమార్చాడు. -మిగతా 2 లో

# మీ పార్టీ మాట తప్పింది..

(మొదటి తరువాయి)

**వడ్ల దీక్ష చెయ్యి..** 80 కోట్ల మంది పేదలకు మోడీ అన్నం పెడుతున్నందుకు.. కరోనా వ్యాక్సిన్ ఇచ్చినందుకు దీక్ష చేస్తారా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో అన్న వర్గాలను దగా చేసినప్పుడు ఒక్కనాడు కూడా దీక్ష ఎందుకు చేయలేదని ప్రశ్నలు గుప్పించారు. వడ్ల కుప్పలపై రైతులు గుండెపగలి చస్తుంటే.. ఎందుకు దీక్ష చేయలేదని అడిగారు. వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస ధరకు వడ్లను కొంటారా? లేదా? అంటూ ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఎందుకు ఇవ్వడం లేదని.. వడ్ల కొనుగోలుపై ప్రభుత్వం ఎందుకు సమీక్ష జరపడం లేదని అడిగారు. బీఆర్ఎస్ పాలనలో వడ్ల కొనుగోలుపై అరిగోస పడ్డ రైతులకు అండగా నిలిచింది తామేనని పేర్కొన్నారు. ప్రధాని అభ్యర్థి తెలియని కూటమికి ఎలా ఓటేస్తారని ప్రశ్నించారు. నిధులు తెచ్చి అభివృద్ధి నేను చేస్తుంటే%ౌా% మీరు ప్రచారం చేసుకుంటారా అని బండి సంజయ్ అన్నారు. అభ్యర్థే దొరకని కాంగ్రెస్, అపర మేధావి కలిసి తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# కవితకు చుక్కెదురు

(మొదటి తరువాయి)

**సవాలు చేసిన** పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పాత్రకు సంబంధించిన కీలక విషయాలను సీబీఐ బహిర్గతం చేసింది. కవితే రూ. 100 కోట్లు చెల్లించినట్లు సీబీఐ కస్టడీ రిపోర్ట్‌లో తెలిపింది. కవిత జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు చెల్లించినట్లు పేర్కొంది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు కస్టడీ రిపోర్ట్‌లో సీబీఐ అధికారులు పేర్కొన్నారు. అసలు భూమే లేకుండా వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించారంది. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్ పై వాదనలు విన్న కోర్టు కాసేపట్లో తీర్పు వెల్లడించనుంది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐకి అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆమె తరఫు లాయర్ విక్రమ్ చౌదరి ఈ నెల 6న కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణపై స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీబీఐ తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన కోర్టు పిటిషన్ ను కొట్టేసింది.

# గత పదేళ్లుగా దేశాభివృద్ధికే అంకితమయ్యాం

(మొదటి తరువాయి)

మాత్రం దశాబ్దాల పాటు తమకున్న మెజార్టీతో ఓ కుటుంబాన్ని బలోపేతం చేసిందని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రతిపక్షాలకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందన్న విపక్షాల ఆరోపణలకు గట్టిగా బదులిచ్చారు. అవినీతిపరులపై కఠిన చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ మా చర్యలు కొనసాగుతున్నాయి. కేవలం రాజకీయ నాయకులనే దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని కొందరు కావాలనే తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈడీదర్యాప్తు చేస్తున్న అవినీతి కేసుల్లో కేవలం 3శాతం వాటికే రాజకీయాలతో సంబంధముంది. మిగతా 97శాతం అవినీతి అధికారులు, నేరగాళ్లకు సంబంధించినవే అని మోదీ వెల్లడించారు. 2014లో తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి నిర్మూలనకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగాల్లో ఇంటర్వ్యూలను రద్దు చేయడం, లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు అందేలా నేషనల్ సింగిల్ విండో సిస్టమ్‌ను తీసుకురావడం దానిలో భాగమేనని గుర్తుచేశారు. ఈ చర్యలతో గత పదేళ్లలో దాదాపు 10 కోట్ల మంది నకిలీ లబ్ధిదారుల పేర్లను తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో రూ.22.75లక్షల కోట్లను తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడినట్లు తెలిపారు. 2014 ముందు ఈడీ అటాచ్ చేసుకున్న ఆస్తులు విలువ రూ.25వేల కోట్లుగా ఉండగా.. గత పదేళ్లలో ఆ మొత్తం రూ.లక్ష కోట్లకు పెరిగిందని మోదీ వెల్లడించారు. 'పోలింగ్ ప్రారంభం కాకముందు నుంచే చాలా మంది ఈవీఎంలపై నిందలు వేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని విపక్షాలకూ తెలుసు. అందుకే చాలా మంది ప్రతిపక్ష నేతలు ప్రచారానికి దూరంగా ఉంటున్నారని మోదీ విమర్శలు గుప్పించారు.

# చంపితే సింహాన్నే చంపుతా

(మొదటి తరువాయి)

పలు విషయాలను పంచుకున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను సిఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. కెసిఆర్ సర్కారు మిమ్మల్ని జైలులో వేసినందుకు రివేంజ్ తీసుకుంటున్నారా అని 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో యాంకర్ రజత్ శర్మ అడిగిన ప్రశ్నకు సిఎం రేవంత్ బదులిస్తూ రివేంజ్ ఇంకా స్టార్టే కాలేదని సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ నేతలు తరచూ అంటున్నారు సింహం లోపల ఉంది, బయటకు వస్తుంది అప్పుడు చూడండి అంటున్నారుగా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించగా, రమ్మనండి పిస్టోల్‌తో రెడీగా ఉన్నాం, ఒక్క తూటాతో అయిపోతుందని సిఎం రేవంత్ ఘాటుగా రిప్లై ఇచ్చారు.

# నాడు కన్నబిడ్డలను హతమార్చి.. నేడు ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య

(మొదటి తరువాయి)

పోలీసులు వీరిద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంకన్న గూడెం సమీపంలోని అడవిలో వీరిద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

(మొదటి తరువాయి)

నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అధికారులకు పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారిపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు.. బస్తీలకు తక్కువ నీరు విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలని సూచించారు. సింగూరు నుంచి నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర



అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిం చాలని సూచించారు. కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కళ్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల పక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలన్నారు. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు. తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు.

# రాముడు అందరివాడు..

(మొదటి తరువాయి)

అంటున్నారు. మోదీకి ఎందుకు ఓటేయాలి..? మన ఐదు మండలాలను గుంజుకున్నందుకా..? భద్రాద్రి రామున్ని పట్టించకోనందుకా..? కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వనుందుకా..? పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయో హెూదా ఇవ్వనందుకా..? ఐటీఐఆర్ రద్దు చేసినందుకా..? నవోదయ పాఠశాలలు, మెడికల్ కాలేజీలు ఇవ్వనందుకా..? ఎందుకు ఓటు వేయాలి. ఈ పదేండ్లలో తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పి ఓటు అడగాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాముడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తామంటే వారి నిజస్వరూపం బయటపెట్టాలి. మనం యాదాద్రిని ఎంతో అద్భుతంగా నిర్మించాం. కానీ యాదాద్రిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టాలి. మోదీ దేవుడని బండి సంజయ్ అంటడు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినందుకు మోదీ దేవుడా..? మోదీ వల్లే దేశానికి భద్రత అంటడు బండి సంజయ్. ఎవరున్న ఈ దేశానికి ఇబ్బంది లేదు. కేంద్రంలో మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. మీ ఆశీర్వాదంతో 12 సీట్లు ఇస్తే మనమే చక్రం తిప్పే పరిస్థితి రావొచ్చు. మన గొంతు వినబడాలంటే పార్లమెంట్‌లో మనోడు ఉండాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మైక్ వీరుడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మైక్ పట్టుకుంటే ఆయనకు పూనకం వచ్చి.. ఏది పడితే అది మాట్లాడుతాడు అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపోళ్లకు భయపడే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డి మైక్ వీరుడు. మైకు పట్టుకుంటే ఆయనకు పూనకం వస్తుంది. ఏది పడితే అది మాట్లాడుతాడు. ఇప్పుడిప్పుడే ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో



వైకుంఠం చూపెట్టారు కాంగ్రెసోళ్లు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అన్నాడు. ఇవాళ రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ఏమైంది..? రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణం ప్రభుత్వానికి తెలివి అవగాహన లేకపోవడమే. ఇక్కడ ఫార్మా సిటీ పెట్టాలని రైతులకు మంచి పరిహారం ఇచ్చి భూసేకరణ చేశాం. అనుమతులు కూడా తెచ్చాం. ఆ కంపెనీలకు జాగ ఇచ్చి లక్షల మందికి కొలువులు తెచ్చే ఫార్మా సిటీని నడుపుకునే తెలివి లేని సన్నాసులు కాంగ్రెస్ నాయకులు. కంపెనీలు, ఫ్యాక్టరీలు, యూనివర్సిటీలు, కాలేజీలు వస్తే రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుంది. ఫాక్స్‌కాన్ తెప్పించాం.. మే నెలలో ప్రారంభం కావాల్సిన ప్రాజెక్టు. కానీ ఇప్పటికీ ప్రారంభం కాలేదు అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలకు రేవంత్ రెడ్డి మంగళం పాడుతారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ వంద రోజుల్లో ఫ్రీ బస్సు ఒక్కటే స్టార్ట్ చేసిండు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఫ్రీ బస్సుకు మంగళం పాడుతాడు. ఈ పథకం వల్ల ఆర్టీసీకి రూ. 1400 కోట్ల నష్టం వచ్చింది. తులం బంగారం అనగానే మహిళలు సెంటిమెంట్‌కు పడిపోయి ఓట్లు వేశారు. కానీ తులం బంగారం ఇవ్వడం లేదు. ఈ విషయాలను వివరంగా చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. విద్యతోనే వికాసం వస్తుంది. వికాసం నుంచి ప్రగతి వస్తుంది. ప్రగతి నుంచి సమాజంలో సమానత్వం వస్తుందని పూలే చెప్పారు. ఆ విధంగా అంబేద్కర్, పూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు. విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. పూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. దళిత బంధు అమలు చేశారు.

# సెల్ ఫోన్ గొడవలతో ఇద్దరి ప్రాణాలు బలి


(మొదటి తరువాయి)

ఈ రెండు విషాద ఘటనలు మంచిర్యాల జిల్లాలోనే జరగడం విశేషం. ఇక వివరాల్లోకి వెళితే ..సెల్‌ఫోన్ బాగు చేయించలేదని మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ప్యాగ సారక్క, స్వామి దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. అయితే కూతురు సాయిసుమా(19) సెల్ ఫోన్ బాగు చేయించమని తల్లిదండ్రులను అడిగింది. దీంతో తరచూ సెల్‌ఫోన్ పాడు చేస్తున్నావని తల్లి మందలించింది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగాలేవని, కొద్ది రోజుల తర్వాత బాగు చేయిస్తామని చెప్పింది. అన్న అడిగితే బాగు చేయిస్తారు కానీ తాను అడిగితే మాత్రం ఏమీ చెయ్యరు అంటూ సాయిషుమా మనస్తాపానికి గురైంది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిసుమా మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఇదిలావుంటే మంచిర్యాలజిల్లాలో దారుణం చోటు చేసుకుంది. సెల్‌ఫోన్ గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలి తీతీసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని రామకృష్ణాపూర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత కార్మికుడు రాయమల్లుకు(62) రాకేష్ అనే కుమారుడు ఉన్నాడు. సెల్‌ఫోన్ విషయంలో తండ్రి, కొడుకుల మధ్య ఘర్షణ నెలకొంది.

దీంతో ఆవేశానికి గురైన రాకేష్ తండ్రి రాయమల్లు తలపై రోకలిబండతో కొట్టి హతమార్చాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# మాదిగలను విస్మరించిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)



పార్టీ నుంచి మాదిగలు ఎందుకు ప్రాతినిధ్యం వహించటం లేదని ప్రశ్నించారు. మోత్కుపల్లి నరసింహులుకు ఎందుకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవనం ప్రారంభోత్సవానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఎందుకు ఆహ్వానించలేదని సూటిగా ప్రశ్నించారు. ఈ మూడింటికి కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ముస్లిం ఉన్నాడు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింగా కనీసం మంత్రి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 10 ఏండ్లు రేవంత్ రెడ్డే సీఎంగా ఉంటాడన్న షబ్బీర్ అలీకి స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ఒక ముస్లిం అయ్యుండి మంత్రివర్గంలో నలుగురు రెడ్లకు అవకాశం ఇచ్చి ఒక ముస్లింకి అవకాశం ఇవ్వకపోతే అడిగేది పోయి ఇలా మాట్లాడటం ఏమిటన్నారు. షబ్బీర్ అలీ నువ్వు ప్రభుత్వ సలహాదారుడివి సలహాలు ఇవ్వు, పొగడకు అని సూచించారు.

# సెర్ప్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను

## -నూతన జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మణ్ రావు





**తరంగాలు //ఖమ్మం టౌన్ //**
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) . Regd 227/2010 ) ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం టౌన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో (L3) అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల ఉద్యోగుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోవడం జరిగినది . కమిటీ ఈ క్రింది విధంగా ఉన్నది. జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మణరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా సురేంద్రబాబు , ప్రధాన కార్యదర్శి రాయల తిరుమలరావు , కోశాధికారి మామిళ్ళ శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు పాలడుగు హరి నారాయణ , కందుకూరి శ్యామ్ కుమార్ , సహాయ కార్యదర్శిలు వల్లూరి కల్పన , బట్టు నాగ పుల్లారావు , మహిళా ప్రతినిధులు ప్రతాపనేని శారద , గుగ్గిళ్ళ అశోక్ రాణి , ప్రచార కార్యదర్శి మాదాసు వెంకటరామారావు , లీగల అడ్వైజర్ పిడమర్తి వెంకటేశ్వర్లు , సమన్వయకర్త ఇనపనూరి సత్య వర్ధన రాజు , గౌరవ సలహాదారులు బీరవల్లి రాంబాబు , ఈ సందర్భంగా అధ్యక్షులు జంగం లక్ష్మణరావు మాట్లాడుతూ.. మా యూనియన్ పాలక కార్య వర్గ సభ్యుల సహకారంతో జిల్లా , రాష్ట్ర స్థాయి అధికారుల తో మాట్లాడి పెండింగ్ లో ఉన్న టువంటి సెర్ప్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు . వాటితో పాటు గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్)లోని అన్ని క్యాడర్ల ఉద్యోగ సంఘాల వారితో చర్చించి జిల్లా స్థాయిలో ఐక్యంగా ఉండే బలమైన జాయింట్ యాక్షన్ కమిటీ (జె ఏ సి) ఏర్పాటు లో కీలక పాత్ర పోషిస్తానని , సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ లో కూడా ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తెస్తామని అలాగే తెలంగాణా గెజిటెడ్ (టి జి ఓ) , నాన్ గెజిటెడ్ (టి యన్ జి ఓ ) ఉద్యోగ సంఘాల సపోర్ట్ తో నేటికీ పెండింగ్ లో ఉన్న ఐ. ఆర్. సాదిచేదుకు కృషి చేస్తామని పేర్కొన్నారు .

# బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బీజేపీ లో చేరిక

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
వైరా నియోజక వర్గం బీజేపీ నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, భీఆర్ఎస్, నుండి 55 కుటుంబాలు ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు సమక్షంలో బీజేపీ లో చేరారు. నరేంద్ర మోడీ పాలన పట్ల ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ రోజు బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ బీజేపీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ ముస్లిం లకు వ్యతిరేకమని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, కానీ ట్రిపుల్ తలాక్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో ముస్లిం మహిళలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. బీజేపీ అందించే ఎన్నో



సంక్షేమ పథకాల కారణంగా మహిళలు తమ స్వయం ఉపాధితో జీవించవచ్చని తెలిపారు. మూడవ సారి నరేంద్ర మోడీ 400 సీట్లలో ప్రధాని అవ్వడం తథ్యం అన్నారు. వారికి ఖమ్మం సీటు ను బహుమతిగా ఉస్తామని పార్టీలో చేరినవారు హామీ ఇచ్చారు. షేక్ నభి, బానోత్ రాము, షేక్ హలీం షేక్ మహబూబ్ సాబ్, ఎస్ కే బాబు భూక్య లక్ష్మారావు భూక్య కృష్ణ భూక్య మంగ్య ఎల్లయ్య, తదితరు కుటుంబాలు ఈ రోజు పార్టీలో చేరినారు, ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కర్యదర్శి భూక్యా శ్యామ్ సుందర్ నాయక్, నున్నా రవి, చింతనిప్పు రామారావు, దుద్దుకూరి కార్తీక్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వినోదరావుకు పెరుగుతున్న ఆదరణ

## -ఖమ్మంలోని పలు డివిజన్లో ప్రచారం
## -నీరాజనం పలుకుతున్న ప్రజలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు కి రోజు రోజుకి ఆదరణ పెరుగుతోంది. వివిధ పార్టీల నుంచి వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలతో పాటు సాధారణ ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకుంటున్నారు. కొత్తగూడెంలో ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ రావు దాదాపు వెయ్యి మంది మద్దతుదారులతో పార్టీలో చేరిన మర్నాడే ఖమ్మంలో గిరిపుత్రులతో భారీగా జరిగిన ఎస్ టీ మార్చా ర్యాలీ పెరుగుతున్న పార్టీ వైభవానికి అద్దంపట్టాయి.శుక్రవారం వినోద్ రావు ఖమ్మంలోని పలు డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ముస్తఫానగర్ బీజేపీ నాయకులు, అభిమానులు ఆయనను శాలువతో సత్కరించి జై శ్రీరామ్ నినాదాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముస్తఫానగర్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిశారు. వన్ టౌన్ లోని సంభానినగర్, పార్శిబంధన్ కు చెందిన మద్దినేని వెంకటేశ్వర్లు , నన్నక మధు, అనగని రామారావు ఆధ్వర్యంలో ఆలస్యం శ్రీకాంత్ , జ్యోతి , కృష్ణవేణి , ఇతర నాయకులు తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ–నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి, అమలు పరుస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి ప్రజలు ఆకర్షితులై భాజపా లోకి భారీగా చేరుతున్నారని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. అనంతరం వన్ టౌన్ పాకబండ బజార్ లో ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా స్థానిక బుడబుడగ జంగాల నాయకులు వినోద్ రావు కి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బుడబుడగ జంగాల నాయకుడు కొండపల్లి వెంకటేష్ మాట్లాడుతూ అయిదు వందల సంవత్సరాల అయోధ్య రామ మందిర కలను నెరవేర్చిన నరేంద్రమోదీ నే మళ్ళీ మనం ప్రధాన మంత్రిగా గెలిపించుకోవాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన చెప్పారు.గత పది సంవత్సరాలుగా మోదీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం కుల మత బేధాలు లేకుండా ముఖ్య%శీ%గా పేద బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచిందన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో మార్తి నేని ప్రసాద్ ఆధ్వర్యంలో వన్ టౌన్ బ్రాహ్మణ బజార్ లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ బజార్ ప్రజలు వారికున్న సమస్యల గురించి వివరించారు. అనంతరం వినోద్ రావు మాట్లాడుతూ ఈసారి తనకి అవకాశం ఇస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పిలవబడే మన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని వారికి తెలిపారు. అలాగే గత పాలకులు వన్ టౌన్ లో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈసారి పది సంవత్సరాల మోదీ పాలన చూసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ జిల్లా ఉపద్యక్షురాలు మందా సరస్వతి ,ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పి. వెంకట్ నారాయణ ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాపని నాగ , గడ్డం అశోక్ ఆకుల మురళి , బండారు శ్రీనివాస్ , మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఆ తర్వాత వినోద్ రావు ప్రచారంలో భాగంగా కమాన్ బజార్ , కస్బా బజార్ , బొమ్మన సెంటర్ లోని వీధివీధిన తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చిరు వ్యాపారులను కలిసి వారికి కేంద్రం ఇస్తున్న పథకాల గురించి వివరించారు. ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉండి అవినీతితో కూరుకుపోయిన బీఆర్ఎస్ , కాంగ్రెస్ నాయకులను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గల్లా సత్యనారాయణ ,అల్లిక అంజయ్య,మంద సరస్వతి,బోయినపల్లి చంద్రశేఖర్, వీరవల్లి రాజేష్ గుప్తా,పిల్లలమర్రి వెంకటనారాయణ, డీకొండ శ్యాంసుందర్ గడీల నరేష్,పాలెపు రాము,ఊరకొండ ఖాదర్,ఫణి కుమారి,మన్యం నాగమణి,వ్యగలం జగదీష్ పాలాది దుర్గా ప్రసాదు,పాలాది నర్మదా,తదితరు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై




**తరంగాలు /డోర్నకల్**
మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని బస్టాండ్ లో చలివేంద్రం ను ఎస్ఐ ఝూన్సీ శుక్రవారం ప్రారంభించారు. దూరం నుంచి వచ్చే ప్రయాణికులు తాగునీటి సమస్య లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ లక్ష్మి, ఎం పి ఓ యాకయ్య,ఏపీవో పాపయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మసీదులు వద్ద నామ ప్రచారం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్థానిక మైనార్టీ నాయకులతో కలిసి ఖమ్మం నగరంలోని శుక్రవారపుపేట, బీకే బజార్ లోని మసీదుల వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్ధించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని, పార్లమెంట్ లో ముస్లిం ల సమస్యలపై మరింతగా గళం విప్పుతానని ఈ సందర్భంగా అన్నారు. ఈ సారి కూడా మీరే రావాలి.. మీరే కావాలని, మీకే ఓటు వేసి గెలిపించు కుంటామని ముస్లిం మైనారిటీ సోదరులు స్పష్టం చేశారు. నామ ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిని ఆలింగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు తాజుద్దీన్, ఫిరోజ్, ఫారూఖ్ హుస్సేన్, ఇజాద్,తౌశిఫ్, అప్షర్, బాబీ, మసీదు ఇమామ్ రెహ్మాన్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు ఆర్థిక సాయం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల అక్షరశక్తి విలేకరిగా పనిచేస్తున్న సుదమల్ల ప్రశాంత్ తండ్రి సారయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా అక్షరశక్తి పత్రిక ఎండీ పల్లె రవి వంశీమోహన్, బ్యూరో చీఫ్ ములుక రవి పలువురు విలేకరులతో కలిసి పరకాలలో శుక్రవారం ప్రశాంత్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అక్షరశక్తి విలేకరుల సహకారంతో ప్రశాంత్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా క్రైం రిపోర్టర్ గౌతమ్, మడికొండ విలేకరి సుదమల్ల శ్రీనివాస్, హసన్‌పర్తి విలేకరి మధుకర్, పరకాల పట్టణ విలేకరి బొచ్చు శ్రీధర్, శాయంపేట విలేకరి గణేష్, స్థానిక సీనియర్ విలేకరులు గిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తాడూరులో పిడుగు పడి మహిళ మృతి



**తరంగాలు/ఉప్పునుంతల**
నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం తాడూర్ గ్రామానికి చెందిన వివాహిత రైతు మహిళా శు క్రవారం తన వ్యవసాయ పొలంలో పశువులకు నీరు తాపుతుండగా సాయంత్రం నాలుగు గంటలకు విచినా గాలి ఉరుములతో కూడిన వర్షానికి పిడుగుపాటుకు గురై మహిళ గుండమోని శ్యామలమ్మ (34) అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గుండమోని శ్యామలమ్మకు భర్త పర్వతాలు ముగ్గురు కుమారులు అశోకు, నరేష్, యశ్వంత్ ఉన్నారు. సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో పంచనామా నిర్వహించారు. మృతి చెందిన మహిళ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి..

# శివాలయానికి కడప పూజ



**తరంగాలు-ఆమనగల్లు**

ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా హనుమాన్ దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్నశివాలయనికి ఇస్లావత్ రమేష్ నాయక్, నరేష్ నాయక్, మల్లేష్ నాయక్ దాతలు సహాయంతో ఈరోజు గడప పూజ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ అమర్ సింగ్, ఇస్లావత్ నరేష్ నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్ని మాట్లాడుతూ గుడి అనేది అందరికీ సేవాభావం అనే మంచి కార్యక్రమం కాబట్టి మేడిగడ్డని మంచి వైపుకు తీసుకువెళ్లాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండు నాయక్, ఈశ్వర్ నాయక్, శంకర్ నాయక్, తార్య నాయక్, మల్లేష్ నాయక్, కానిస్టేబుల్ సురేష్ నాయక్, పరమేశ్వర్, రమేష్ నాయక్, భాస్కర్, పాండు, మణిపాల్, సాయిపవన్, నందురాథోడ్, జైరామ్, మల్లేష్ పాల్గొన్నారు.

# కోదండ రామచంద్రస్వామి, సీత విగ్రహాలు ఊరేగింపులు



**తరంగాలు /సంగెం**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 డివిజన్ పరిధి గాడేపల్లిలో కోదండ రామచంద్రస్వామి నూతన దేవాలయం విగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమంలో రెండవ రోజు దేవస్థానము గాడేపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామచంద్రస్వామి విగ్రహాలు ఊరేగింపు చేయడం జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ గ్రామ పెద్దలు మాట్లాడుతూ. గణపతి హనుమత్ లక్ష్మణ సీత సమేత రామచంద్రస్వామి శివలింగం నందీశ్వర పంచముఖ నాగేంద్ర స్వామి నవగ్రహ శిఖర కలశ ప్రతిష్ట విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం చేయడం జరిగింది . గురువారం జరిగిన హెూమంలో పాల్గొన్న జంటలు 150 మంది. శుక్రవారం జరిగిన హెూమంలో పాల్గొన్న జంటలు 150 మంది. హెూమంలో 15 మంది వేద పండితులచే హెూమాలు పూజలు నిర్వహించడం జరిగింది .తేదీ.. 13 -4 -2024 రోజుల శనివారం ఉదయం 6 గంటలకు గణపతి పూజ ప్రాత రేపాసనము స్థాపిత దేవత యజ్ఞము వాస్తు పర్యాగ్నికరణ పీఠపూజలు గర్తన్యాసము నవరత్నన్యాసము వేదమంత్రోచ్ఛరణల సుముహూర్తము. శనివారము ఉదయం 8:34 నిమిషాలకు యంత్ర స్థాపనల విగ్రవిష్కరణలు జరుగును. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవస్థానము ఆలయ అభివృద్ధి కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. కావున అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు అందరూ రాగలరు ఆలయ అభివృద్ధి కమిటీ గ్రామ పెద్దలు తెలియజేయడం జరిగింది.

# 17న శ్రీరామనవమి శోభాయాత్ర

## -అధికారులతో సమీక్షించిన సిపి శ్రీనివాసరెడ్డి



**తరంగాలు-హైదరాబాద్,**

అందరూ కలిసి పనిచేస్తే ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి శోభాయాత్ర విజయవంతం అవుతుందని హైదరాబాద్ నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యాత్ర నిర్వహణపై పోలీసులు, వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లను ఈసారి పునరావృతం కానివ్వొద్దని సూచించారు. వేడుకల సమయంలో నగరంలో మత సామరస్యం వెల్లివిరిస్తుందని చెప్పారు.సమయం తక్కువగా ఉందని.. అధికారులు సెలవు రోజుల్లో కూడా పని చేయాలని సీపీ విజ్ఞప్తి చేశారు. తాగు నీరు, డ్రైనేజీ సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లపై చెత్త ఉండకుండా చూడాలన్నారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బోనాలు, గణెళిశ్ ఉత్సవాలు, విజయదశమి పండగల నిర్వహణలో హైదరాబాద్‌ను ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. వీలైనంత త్వరగా శోభాయాత్ర ప్రారంభించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని హెచ్చరించారు.

# రాజ్యాంగం మారుస్తానన్న బీజేపీ ని చిత్తుగా ఓడించాలి

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మేకల ప్రవీణ్ కుమార్ నియామకం మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి మాలమహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం జాతీయ కార్యదర్శి ఎడ్ల మెహరబాబు అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ అంబేద్కర్ చౌరస్తా లో జరిగింది ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి మాట్లాడారు రాజ్యాంగం మారుస్తా నన్న మానువాదా పార్టీ బీజేపీ ని చిత్తుగా ఓడించాలని పిలుపు నించారు ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ చేసిన మోదీ ప్రజా వ్యతిరేకం అన్నారు కొద్దీ మంది అంబానీ ఆదాని ల కోసం దేశాన్ని తాకట్టు పెట్టుచున్నారు అన్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మెట్టు గూడ సీనియర్ నాయకులు మేకల ప్రవీణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రం అందచేశారు ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బిళ్ళం నరహరి సాధు పరమేష్ బక్కూరి మహేష్ సురేందర్ కాల్వ బాలకృష్ణ పసుల భాగ్య వధునాల శ్రీనివాసు ఆటో మూర్తి గ్యార రాజేష్ లింగం ఉపేంద్ర



లింగం మంజుల చెవుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిలోనూ ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు

**-లోకేశ్ ఫోన్ ట్యాప్ అయిందంటూ టిడిపి ఆందోళన**

**-ఇసికి ఫిర్యాదు చేసిన పార్టీ నేతలు**

**తరంగాలు-అమరావతి**

ఫోన్ ట్యాపింగ్ అంశం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు రేపుతోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని టిడిపి ఆరోపిస్తోంది. దాంతో సీఎం జగన్‌పై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ ఆదేశాలతో ప్రతిపక్ష నేతల ఫోన్లను అధికారులు ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. టీడీపీ ముఖ్య నేత నారా లోకేష్ ఐ ఫోన్ వాడుతుంటారు. ఆయన మొబైల్ ట్యాపింగ్ అయినట్టు అలర్ట్ మెసేజ్ వచ్చింది. ట్యాపింగ్ అంశాన్ని యాపిల్ సంస్థ సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టారు. తన మొబైల్ ట్యాపింగ్ అయ్యిందని లోకేశ్ స్పష్టం చేశారు. విపక్ష నేతలే కాదు ఎన్నికల అధికారుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు మాజీమంత్రి దేవినేని ఉమ. సీఎం జగన్ ఆదేశాలతో అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ 175 నియోజకవర్గాల్లో ఉన్న ప్రతిపక్ష నేతల మొబైల్స్ ట్యాప్ చేస్తున్నారని వివరించారు. సీఎం జగన్ ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని దేవినేని ఉమ అన్నారు. డీజీపీ నిర్దేశరలో ట్యాపింగ్ జరుగుతుందని.. అడిషనల్ డీజీ, డీఎస్పీలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై సీఎం జగన్ సమాధానం చెప్పాలని ఉమ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన




అధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. ట్యాపింగ్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ నేత కనకమేడల రవీంద్ర ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో చేసిన దోపిడీపై సీఎం జగన్‌కు భయం పట్టుకుందని దేవినేని ఉమ ఆరోపించారు. అందుకోసమే ప్రజల వ్యక్తిగత జీవితాల్లో తొంగి చూస్తున్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, సీఎంవో అదనపు కార్యదర్శి ధనుంజయ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై పార్టీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా మహేశ్వరరావు స్పందించారు. ఒంగోలులో టీడీపీ నేతలపై దాడి అంశాలపై అదనపు సీఈఓ కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో చాలామంది పోలీసు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వర్ల రామయ్య ్ ÷ర్ అయ్యారు. పోలీసులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మార్పు రావడం లేదన్నారు. పోలీసులు మాన్యువల్ ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేకు పోలీసులు సెల్యూట్ చేయడం ప్రోటోకాల్ అవుతుంది కానీ ఎమ్మెల్యే కుమారుడు, భార్య, కుటుంబ సభ్యులకు సెల్యూట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కుమారుడి కారుడోరు సీఐ భక్తవత్సల్య రెడ్డి తీయడం ఏంటని నిలదీశారు. ఇలాంటి అధికారుల వల్లే పోలీసు వ్యవస్థ భ్రష్టుపడుతోందని సీఐ భక్తవత్సల్య రెడ్డిపై ఫిర్యాదు చేశాం. ఎన్నికల విధులకు ఆయన అర్హుడు కాదు. జైలులో ఉన్నవారిపై కేసులు పెట్టారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై అదనపు సీఈఓకు ఫిర్యాదు చేశాం. పోలీసులపై ఫిర్యాదు చేద్దామంటే డీజీపీ అపాయింట్మెంట్ దొరకడం లేదు. ఆయన సీఎంకు జవాబుదారీ కాదు. రాష్ట్ర ప్రజలందరికి జవాబుదారీ. పులివెందుల నుండి టీడీపీ తరపున పోటీ చేస్తున్న బీటెక్ రవికి గన్ మెన్ లు ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ఆయన ప్రాణాలకు ముప్పు లేదని ఎస్పీ రిపోర్ట్ ఇచ్చారు. కానీ 38 కేసులు ఉన్న జగన్ పై పోటీ చేస్తున్న బీటెక్ రవికి భద్రత కల్పించకపోవడం ఎంత వరకు కరెక్ట్ అని వర్ల రామయ్య అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా పోలీసులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని టీడీపీ సీనియర్ లీడర్ దేవినేని ఉమా మహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. బందరులో పేర్ని నాని, కిట్టు విధ్వంసంపై సరైన కేసులు నమోదు చేసి ఉంటే ఒంగోలులో ఈ ఘటన జరిగి ఉండేది కాదన్నారు. సెర్ప్ సీఈఓగా మురళీధర్ రెడ్డి అనర్హుడని ఫైర్ అయ్యారు. లోకేశ్ ఐ ఫోన్ ట్యాపింగ్ కు గురయిందన్నారు. డీజీపీ ,ఇంటెలిజెన్స్ డీజీ అధికారాన్ని దుర్వినియోగపరిచి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని ఆరోపించారు.

# అరుణ అండగా కమలం పార్టీ నిండుగా...

**- పాలమూరు బీజేపీలో ఫుల్ జోష్**

**- అరుణ ఆధ్వర్యంలో బిజెపిలోకి భారీగా చేరికలు**

**- అరుణ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన సుమారు 100 మంది మహిళలు**



**తరంగాలు-పాలమూరు**

పాలమూరు బిజెపిలో నయా జోష్ నెలకొంది. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అరుణ ఆధ్వర్యంలో చేరికలు జోరందుకున్నాయి. ఇప్పటికే అన్ని వర్గాల నుంచి మద్దతు పెరుగుతుంటే.. తాజాగా శుక్రవారం మహబూబ్ నగర్ పరిధిలోని కొత్త గంజి, పెద్దర్పల్లి, దొడ్లోని పల్లికి చెందిన సుమారు 150 నుంచి 200 మంది మహిళలు, అరుణమ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వీరందరికి కాషాయ కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా స్వాగతం పలికారు. తనపై నమ్మకంతో పార్టీలో చేరిన అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారీ ర్యాలీగా వచ్చి.. అరుణ పై నమ్మకంతో బిజెపిలో చెరెందుకు వచ్చిన కార్యకర్తలు అంతా.. కమాన్ దగ్గరి నుంచి అరుణ నివాసం వరకు భారీ ర్యాలీగా తరలి వచ్చారు. దారి పొడవునా జై బిజెపి, జై అరుణమ్మ నినాదాలతో హెూరెత్తించారు.

# పోలీసులు రావడంతో సద్దుమణిగిన వ్యవహారం

## -దమ్ముంటే తనతో చర్చకు రావాలన్న షర్మిల

**తరంగాలు-కడప,**



ఎన్నికల ప్రచారంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల దూసుకెళ్తున్నారు. కడప లోక్ సభ స్థానం నుంచి బరిలోకి దిగడంతో ఆ నియోజకవర్గంపై ఎక్కువగా దృష్టిసారించారు. కడప లోక్ సభ నియోజకవర్గంలో పర్యటిస్తూ జనంలోకి వెళు తున్నారు. అధికార వైసీపీ నేతలకు షర్మిల పర్యటన మింగుడు పడడం లేదు. షర్మిల శుక్రవారం నాడు లింగాల మండలానికి రాగానే అడ్డుకునే ప్రయత్నం చేశారు. షర్మిల పర్యటనను అడ్డుకోవాలని చూశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని చెదరగొట్టారు. అల్లరి చేసే వాళ్లు పులివెందుల రండి. పూల అంగళ్ళ వద్ద పంచాయితీ పెడదాం. వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందాం అని షర్మిల సవాల్ చేశారు. వైసీపీ శ్రేణుల తీరును షర్మిల తప్పుపట్టారు. 'అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగిన అవినాష్ రెడ్డికి ఓటమి భయం ఉంది. తన పర్యటనకు అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలను తీసివేస్తున్నారు. ఒకప్పుడు జగన్‌కి చెల్లెను కాను బిడ్డను.. సీఎం అయిన తర్వాత ఆ బంధం తెగింది. బాబాయిని చంపిన వాళ్ళను పక్కన పెట్టుకున్నారు. మళ్ళీ టిక్కెట్ ఇచ్చారు అని' షర్మిల మండిపడ్డారు. అవినాష్ రెడ్డి అంటే ఇదివరకు కోపం లేదు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని సీబీఐ హంతకుడని తేల్చింది. ఆధారాలు బయట పెట్టింది. హత్యకు పెద్ద ఎత్తున లావాదేవీలు నడిచాయి. అవినాష్ రెడ్డిని జగన్ కాపాడుతున్నారు. హంతకులకు జగన్ అండగా నిలబడ్డారు. అందుకే కడప ఎంపీగా బరిలోకి దిగా. న్యాయం, ధర్మం ఒక వైపు, అన్యాయం, హంతకులు మరో వైపు ఉన్నారని షర్మిల స్పష్టం


# ప్రజాప్రతినిధులపై కేసుల వ్యవహారం

**-వివరాలు ఇవ్వకపోవడంపై కోర్టులో కేసు**
**-అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం**




**తరంగాలు-అమరావతి,**
ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడం పట్ల ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, అచ్చెన్నాయుడు నారాయణ అయ్యన్నపాత్రుడు, రామచంద్ర యాదవ్‌పై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. మార్చి ఒకటో తేదీన డీజీపీకి లేఖ రాసినప్పటికీ ఈరోజు వరకు వివరాలు ఇవ్వకపోవడంపై సీనియర్ న్యాయవాది దమ్మాల పాటి శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చంద్రబాబు పై కేసులకు సంబంధించి నేటి వరకు వివరాలు ఇవ్వలేదని కోర్టు దృష్టికి శ్రీనివాస్ తీసుకొచ్చారు. ఫాం7లో కేసుల వివరాలు తప్పనిసరిగా పొందుపరచాల్సిన అవసరం నామినేషన్ల నిబంధనలో ఉందని న్యాయవాదులు దమ్మాలపాటి, ఉమేష్ చంద్ర, వివి సతీష్ పేర్కొన్నారు. వివరాలు పేర్కొనకపోతే నామినేషన్లు తిరస్కరించే అవకాశం ఉందని కోర్టుకు లాయర్లు వివరించారు. ఈ సమాచారం మొత్తాన్ని ఇవ్వాలంటే ఎలా సాధ్యమవుతుందని, డీజీపీ కార్యాలయానికి ఇబ్బంది అవుతుందని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. గతంలో రఘురామకృష్ణరాజుపై ఉన్న కేసుల వివరాలను డీజీపీనే ఇచ్చారన్న విషయాన్ని ఈ సందర్భంగా లాయర్ ఉమేష్ చంద్ర గుర్తుచేశారు. కేసుల వివరాలు ఇవ్వడానికి ఉన్న ఇబ్బందులు ఏమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు. అవసరమైతే నలుగురు అధికారులను నియమించి వెంటనే కేసుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. డీజీపీని అడిగి వివరాలు తెలపాలని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. ఈనెల 18 నుంచి నామినేషన్లు ప్రారంభమై 25తో ముగుస్తాయని, అందువల్ల వెంటనే వివరాలు ఇవ్వాలని న్యాయవాదులు కోరారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను 16కు వాయిదా వేసింది.

# ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి



**తరంగాలు-అచ్చంపేట**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మద్దిమడుగు పుణ్యక్షేత్రమైన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి. అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ మద్దిమడుగు , మారేడుకు ఇప్పలపల్లి, చెన్నంపల్లి, చిట్లంగుంట్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగిందివచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన నల్లమల్ల ప్రజలకు చాలా సుపరిచితులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయినటువంటి డాక్టర్ మల్లు రవి నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు కావున వచ్చే ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ మల్లు రావి గెలుపుతో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిజాంపేట నియోజకవర్గం అని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు రవి గెలుపుతో ఉషా నదిపై బ్రిడ్జ్ మరియు మద్దిమడుగు ఇప్పలపల్లి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సాగునీరు త్రాగునీరు సమస్యను మరియు నెట్వర్క్ సమస్యను కూడా గెలిచిన మూడు నెలల్లోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు..ఇక్కడ మల్లు రవి గెలుపుతో కేంద్రంలో భావి భారత యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానిగా ఈ దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాడు కాబట్టి మన నాగర్కర్నూల్ నుంచి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# తనకు డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తావా

**-ఆరూరిని ఆదరించి అందలం ఎక్కించా**
**-ఘాటు విమర్శలు చేసిన కడియం**



**తరంగాలు-వరంగల్,**
తనకు ఎప్పుడైనా డబ్బులు ఇచ్చువా?.. దమ్ముంటే నిరూపించాలని అరూరి రమేష్ కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అరూరి రమేష్ ఒకప్పుడు తన దగ్గర సాధారణ కార్యకర్తగా ఉన్నాడని.. ఆయన్ను క్లాస్ వన్ కాంట్రాక్టర్ ను చేశానన్నారు. తన ద్వారా ఎదిగిన ఆరూరి రమేష్ తనకు వెన్నుపోటు పొడిచాడని కడయం మండిపడ్డారు.శుక్రవారం ఆయన వరంగల్ లో మీడియాతో మాట్లాడుతూ.. తన కూతురు ఇక్కడే పుట్టి పెరిగిందని.. ఇక్కడే ఉద్యోగం చేసిందని.. తన క్లాస్‌మెట్‌ను ప్రేమ వివాహం చేసుకుందని చెప్పారు. తన కూతురు.. చదువుల్లో ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్‌ను ఉపయోగించుకుందని అన్నారు. మతం మారినంత మాత్రాన కులం మారదని 2017లో సుప్రీంకోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. పిల్లలకు తండ్రి కులం వర్తిస్తుందని.. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ లో తన కూతురు పెళ్లి చేసుకుందన్నారు. తన పనితీరే.. తన పెట్టుబడి.. అదే తన కూతురిని గెలిపిస్తుందని చెప్పారు. మంద కృష్ణ మాదిగ కేవలం తన ఒక్కడి వెంట పడడానికి కారణం ఏంటో అర్థం కావడం లేదని.. మాదగిలకు ద్రోహం చేస్తున్న వ్యక్తి మంద కృష్ణమాదిగ అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామంటుందని.. రాజ్యాంగాన్ని మారిస్తే రిజర్వేషన్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బీజేపీ నేతలకు రాజ్యాంగంపై అవగాహన లేదని.. పదేళ్ల మోడీ పాలనలో చేసింది ఏమీ లేదు.. కాబట్టి వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తే తన కూతురు పోటీ నుండి తప్పుకుంటుందని కడియం అన్నారు.

# భద్రకాళీ దేవస్థానంలో నాల్గవ రోజుకు వసంత నవరాత్రులు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు నాల్గవ రోజుకు చేరుకున్నాయి.శుక్రవారం కార్యక్రమాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ,నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారముగా నవరాత్ర ఉత్సవాంగ జపహెరీమార్చనాభిషేకములు నిర్వర్తించారు.అనంతరం అమ్మవారికి లక్ష గులాల కరవీర (గులాబి రంగు గన్నేరు) పుష్పాలతో,చామంతికా (చామంతి) పుష్పాలతో లక్ష పుష్పార్చన జరిపి అమ్మవారికి విశేష భోగములతో మహా నివేదన సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.ఈ రోజు చవితికి అధిదేవత గణపతి.ఈ గణపతి అమ్మవారి నుండే ఆవిర్భవించాడు.గణపతికి ప్రియమైనది ఎరుపు రంగు అట్లాగే ఈ రోజు శుక్రవారం శుక్రుడికి అధిదేవత ఇంద్రాణి ఇంద్రుడు స్వర్గలోకాధిపతి,సమస్త దేవతాగణమునకు రాజు. అమ్మవారి యొక్క అష్ట విభూతులలో ఇంద్రాణీ శక్తి ఇంద్రుడి రూపంలో సమస్త దేవతాగణాన్ని పరిపాలిస్తుంది.శుక్రవారం నాడు అమ్మవారిని అర్చించిన స్త్రీలకు దీర్ఘమైన సౌమంగల్యంతో పాటు స్త్రీ, పురుషులకు అధికార ప్రాప్తిని కలుగజేస్తుంది.ఇంద్రాణీ అమ్మవారికి ప్రియమైన పుష్పములు చామంతికా పుష్పములని అందువలన గులాబి రంగు గన్నేరు చామంతికా పుష్పములతో అమ్మవారిని ఆరాధించడం జరిగిందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.శుక్రవారం కావడంతో వేలాది భక్తులు దేవాలయానికి అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. భక్తులు లక్షపుష్పార్చన కార్యక్రమంలో గంపలకొద్ది గులాబి,చామంతి పూలు అమ్మవారికి సమర్పించడంలో పోటీపడ్డారు.ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనర్ శేషుభారతి చేతుల మీదుగా ప్రారంభించబడగా అనేక మంది స్త్రీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే బిజెపికి బుద్ధి చెప్పాలి

**-మెదక్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సునీతలా లక్ష్మారెడ్డి**



**తరంగాలు-మెదక్,**
బీజేపీ అధికారంలోకి వొస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తా అంటున్నారని, అలాంటి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కౌడిపల్లిలో జరిగిన కౌడిపల్లి, చిలిపిచెడ్, కుల్చారం మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలసి పాల్గొన్నారు. మెదక్ గడ్డ కేసీఆర్ అడ్డా అని, ఎవరు అడ్డొచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. దేవుని మీద రాజకీయం చేయడం బీజేపీకే చెల్లిందని విమర్శించారు. . రఘునందన్ రావు మాయ మాటలు నమ్మని దుబ్బాక ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారంటీలు బుట్ట దాఖలు అయ్యాయని, కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. కౌడిపల్లి మండలంలో పార్టీ శ్రేణులకు కొదువ లేదని, మీకు అండగా నిలుస్తామన్నారు. పార్టీని వీడి పోయే వారు పోతారని, ఉన్నవాల్లే నిజమైన కార్యకర్తలలని పేర్కొన్నారు. తాను పార్టీ మారుతారని దుష్ప్రచారం చేస్తున్నారని, కేసీఆర్ అడుగులో అడుగై ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. వెంకట్రామరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కంఠమహేశ్వరుడి గుడికి ఆర్థిక సాయం అందించిన

**-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**
**- ధన్యవాదములు తెపిలిన గుండంరాజుపల్లి గౌడ సంఘం ప్రతినిధులు**



**తరంగాలు / డోర్నకల్**
మహబూబాబాద్ జిల్లా చిన్నగూడురు మండలం గుండంరాజుపల్లి గ్రామంలో కంఠమహేశ్వరుడి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ 50వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు గుండంరాజుపల్లి గౌడ్ సంఘం ప్రతినిధులు. ఆలయం అభివృద్ధిలో రాష్ట్ర మంత్రి పాలుపంచుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. గుడి నిర్మాణ పనుల పరిశీలన అనంతరం మంత్రికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు చిర్ర రామన్న, కారుపోతుల శంకర్, గునిగంటి కృష్ణ, గునిగంటి బక్కయ్యవెంకన్న, గునిగంటి కొమురయ్య వెంకన్న, గునిగంటి సైకిల్ వెంకన్న, గునిగంటి ముత్తయ్య వెంకన్న, చిర్ర యాలాద్రి, కారుపోతుల కృష్ణమూర్తి, కారుపోతుల అశోక్, దొంతు నవీన్, దొంతు స్టాలిన్, దొంతు సృజన్, గునిగంటి శ్రీను ధన్యవాదములు తెలిపారు.

# పసుపుబోర్డు ఏర్పాటుపై అస్పష్టత

**-జీవోలో ఎక్కడా స్పష్టా లేదన్న జీవన్ రెడ్డి**



**తరంగాలు -నిజామాబాద్,**
మోడీకి పసుపు బోర్డు ఇవ్వడం ఇష్టం లేదని అందుకే జీవోలో ఎక్కడ బోర్డు ఏర్పాటు చేస్తున్నారో స్పష్టత లేదని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోసం అరవింద్ ఒక బాండు రాస్తే.. మోడీ ఒక బాండు ఇచ్చాడని విమర్శించారు. ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉండి షుగర్ ఫ్యాక్టరీ తెరిపించని అరవింద్ ఇప్పుడు సహకరిస్తే నెల రోజుల్లో తెరిపిస్తాను అనడం విడ్డూరంగా ఉందని జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పై కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇందిరాగాంధీ దయతో మోదీ ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. పాకిస్తాన్ చైనాల మెడలు వంచిన ఇందిరా గాంధీ.. సర్జికల్ స్ట్రైక్ చేసి తీవ్రవాదులను మట్టికలిపారని తెలిపారు. మోడీ మాత్రం పిలువని పేరంటానికి వెళ్లి నవాజ్ షరీఫ్ వద్ద ఖీర్ కురుమ తినివచ్చారని ఎద్దేవా చేశారు. ఇందిరాగాంధీని అపర దుర్గాదేవిగా పోల్చిన వాజ్ పాయ్ లాంటి లౌకికవాదులుగా ఉండాలని.. స్వార్థ రాజకీయాల కోసం కాదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఒక లౌకిక వాదానికి, జాతీయవాదానికి కట్టుబడి ఉందన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఇసుక కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఉప్పల వెంకటేష్



తరంగాలు-కల్వకుర్తి

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ సహకారంతో కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామం మరియు మార్చాల గ్రామాలలో పూర్తి మొత్తంలో ఉప్పల వెంకటేష్ సహకారంతో ఇంటి నిర్మాణాలు జరుగుచున్నాయి. అందులో భాగంగా ఈరోజు కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాండ్ల నీలమ్మ - వెంకటేష్ ఇంటి నిర్మాణం కొరకు రెండు ట్రాక్టర్స్ ఇసుకకు ఆర్థిక సహాయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దారమోని గణేష్ అందించడం జరిగింది. అదేవిధంగా కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన శానమోని కృష్ణయ్య ఇంటి నిర్మాణం కొరకు రెండు ట్రాక్టర్స్ ఇసుకకు ఆర్థిక సహాయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి గ్రామ నాయకుల ద్వారా దారమోని గణేష్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు / భారత జాగృతి నాయకుడు దారమోని గణేష్, పంజుగుల మరియు మార్చాల గ్రామానికి చెందిన నాయకులు ఎంపిటిసి సంతోష మల్లేష్, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, డొక్కా లింగం, పెరుమాండ్ల గోపాల్, కోత్త బాలయ్య, రాజు ,అల్లుడు కృష్ణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎనికి తండా మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు



తరంగాలు-వనపర్తి

వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం ఎనికితండా గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజు నాయక్, వార్డు మెంబర్లు హీరలాల్, మాన్యల తోపాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరారులిబి హైదరాబాదులోని సాయి చరణ్ రెడ్డి నివాసం వద్ద జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతంగా పనిచేయాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, ఖిల్లా ఘనపురం మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, వెంకట్రావు, మాజీ సర్పంచ్ సతీష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను ప్రతి గడపకు తీసుకెళ్తా

**-మీకోసం అహర్నిశలు పని చేస్తా**
**-చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి**

తరంగాలు -హైదరాబాద్,

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించాలని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. కొంగర కలాన్ లోని పీఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్? జి. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తాను గెలిచిన తర్వాత ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు తీసుకెళ్తానన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభివృద్దిని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఆయన అసలు ఎవరికి



అందుబాటు ఉండరని తెలిపారు. మహిళలు, యువకులు, రైతాంగం కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. తుక్కుగూడ జన జాతర బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం మోగించిందన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తన 30 రోజులు కష్టపడితే చేవెళ్ల పార్లమెంట్ ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తానన్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రంజిత్ రెడ్డి వివాదరహితుడని చెప్పారు. ఇక్కడి బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రజలలో లేరన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శారద, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కేఎల్ఆర్, సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలి

**-: వెల్టూరి రేణయ్య**

తరంగాలు-ఉప్పునుంతల

రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపే లక్ష్యంగా ఈనెల 14వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే పార్లమెంటు సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా అడ్మిన్ ఉపాధ్యక్షుడు వెల్టూరి రేణయ్య పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమీక్షిస్తున్న సందర్భంలో డాక్టర్ మల్లు రవి ని గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ అభిమానులు,నాయకులు, కార్యకర్త,ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని అనుబంధ సంఘాలు నాయకులు నిస్వార్థంగా పనిచేసి అత్యధిక మెజార్టీతో డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చాడు.ఇందులో భాగంగాలోనే ఈనెల 14న డా..బి ఆర్.అంబెద్కర్ 133వ



జయంతి పురస్కరించుకుని పార్లమెంట్ సమీక్ష సమావేశం నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఆదివారం ఉదయం10.30 గంటలకు స్థలం:సాయి గార్డెన్ నాగర్ కర్నూల్ లో జరుగుతున్నాదని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, శివసేన రెడ్డి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, డా.మల్లు రవి పార్లమెంట్ అభ్యర్థి, చిన్నారెడ్డి ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్,సంపత్ ఏఐసీసీ కార్యదర్శి, డా.వంశీకృష్ణ ఎమ్మెల్యే అచ్చంపేట, కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్యే కల్వకుర్తి, మేఘారెడ్డి ఎమ్మెల్యే వనపర్తి, రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే నాగర్ కర్నూల్, దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ, సరిత జడ్పీ చైర్మన్ గద్వాల, జగదీశ్వర్ రావు ఇరిగేషన్ చైర్మన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జిలు, సురభి దీవెది, ఖలీద్ హహ్మద్, పార్లమెంట్ ఇంచార్జిలు, మెరుగు రమేష్ రెడ్డి, వంగ భాస్కర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులు హాజరవుతున్నారని, పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని నియోజకవర్గల యువజన కాంగ్రెస్ బాధ్యులు అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు,మండల కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ అధ్యక్షుడు, అందరూ ఈ పార్లమెంట్ సమీక్ష సమావేశాని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి మండల అధ్యక్షుడు 50 మందికి తగ్గకుండా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చాడు.

# భాజపాకి ఓటు అడిగే హక్కు లేదు

**-ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు**
**-చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి**
**-14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం**

తరంగాలు-హైదరాబాద్,

రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, తెలంగాణ అమరవీరులను అవమానించిందని విమర్శించారు. భాజపా, భారాస కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలావుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షకు

పూనుకున్నారు. ఏప్రిల్ 14న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలపై పొన్నం దీక్ష చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో దీక్షకు దిగనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇచ్చిన వాళ్ళనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. 'మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడుతాం' అని అన్నారు. పదేండ్లు మంత్రిగా ఉన్న హరీష్ రావు బుద్ధి ఉండే



మాట్లాడుతున్నాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడడంపై మోదీ అవహేళన చేశారని.. తెలంగాణ అమరులను ప్రధాని తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి ఏం హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ' తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్పా మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐలతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫోటో పక్కన మోదీ ఫోటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం తప్పన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధినేత కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు నార్త్ ఇండియాలో ఎలా ఆదుకుంటున్నారో సౌత్ ఇండియాలో కూడా అలాగే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'మిషన్ కాకతీయ నీళ్ళు మొత్తం ఎటు పోయాయి? మేం తాగినమా, మీరు తాగారా?' అంటూ ప్రశ్నలు సంధించారు. గుర్తింపు కోసమే కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో మోసం చేయవద్దు

**-అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం.నగేష్**



తరంగాలు-వనపర్తి

వరి కొనుగోలు లో తరుగు, మద్దతు ధర విషయంలో రైతులను మోసం చేయవద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం వనపర్తి మండలంలోని బలిజేపల్లి, జంగమాయపల్లి, కొనుగోలు కేంద్రాలు, సోలిపూర్ లోని సింధు ఆగ్రో ఇండస్ట్రీ, వనపర్తి లోని సప్తగిరి, సూరజ్ రైస్ మిల్, ఘనపూర్ మండలంలోని లక్ష్మి నరసింహ రైస్ మిల్ లను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయడం లేదా తరుగు పేరుతో అధికంగా తీసుకోవడం లాంటి మోసాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం తడచిపోకుండ అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అనంతరం రైస్ మిల్లుల ను ఆకస్మికంగా సందర్శించి సి.యం.ఆర్ రైస్ అప్పగింతను పరిశీలించారు. ఎఫ్.సి. ఐ కి ఇవ్వాల్సిన ధాన్యం సకాలంలో తిరిగి ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కువ గంటకు మిల్లులు ఆడించి సకాలంలో బియ్యం తిరిగి ఇవ్వాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, డి.యం . సివిల్ సప్లై ప్రవీణ్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

ఎడిటర్: రచ్చం నాగరాజు
జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# రాజధానిపై వైకాపా మూడు ముక్కలాట

**-ఓటేసిన వారిని కాటేసే రకం జగన్**
**-వైకాపాలో నష్టపోయింది ఎక్కువగా ఎస్సీలే**
**-కొల్లూరు ప్రచార సభలో చంద్రబాబు విమర్శలు**



**తరంగాలు-బాపట్ల,**
రాజధాని విషయంలో వైకాపా ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని సీఎం.. మూడు రాజధానులు కడతారా? అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటు వేసిన వారినే కాటేసే రకం.. జగన్ అని విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో ఎక్కువ నష్టపోయింది ఎస్సీలేనన్నారు. దళితుల కోసం పెట్టిన 25 కార్యక్రమాలను రద్దు చేసి, వారిని అన్ని రకాలుగా మోసం చేశారని మండిపడ్డారు. 'ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్తున్నారు. అమరావతి పూర్తయితే ఇక్కడే అందరికీ ఉపాధి దొరికేది. ఈ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును ఎంత పూర్తి చేశారు? డయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్, గైడ్ బండ్ పోయాయి. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరిగింది. నాసిరకం మద్యం తాగి అనేకమంది ప్రాణాలు పోతున్నాయి. నిత్యావసరాల ధరలు బాగా పెరిగాయి. వైకాపా అరాచకాలపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలి. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ఎన్డీయే అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# పెట్టుబడిదారులకు ఓటేసి మోసపోవద్దు

**-ప్రచారంలో మాజీమంత్రి కొప్పుల**



**తరంగాలు-పెద్దపల్లి**
ఎన్నికల సమయంలోనే ప్రజల ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు ఓటేసి మోసపోవద్దని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. సింగరేణి కార్మికుడి బిడ్డనైనా తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. 20 ఏండ్ల రాజకీయ జీవితం, మంత్రిగా చేసిన అనుభవంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జల్లా సుల్తానాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం వాకర్స్‌తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కూరగాయల మార్కెట్‌కు వెళ్లి వ్యాపారులు, వినియోగదారులను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే వలసదారులు, ఎన్నికలు ముగిసిన వెంటనే కన్నెత్తి చూడరని చెప్పారు. ప్రాంతానికి తన సేవలు అవసరమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించి.. తనకు పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని తెలిపారు. ఈ నియోజకవర్గం పూర్తిగా సింగరేణి గనులతో కూడుకున్నదనీ.. తాను సింగరేణిలో 26 ఏళ్లుగా పనిచేసిన కార్మికుడిననీ ఈ ప్రాంతం వారితో తనకు సంబంధాలున్నాయని అన్నారు. పెద్దపల్లి ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని కోరారు. చూట్టపు చూపుగా వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దని సూచించారు.

# విషాదం..దుద్దెడ నల్ల చెరువులో ఏడు నెమళ్లు మృతి

**తరంగాలు-కొండపాక**




కొండపాక మండలం దుద్దెడ నల్లచెరువు ప్రాంతంలో ఏడు నెమళ్లు మృతి చెందాయి. శుక్రవారం ఓ రైతు పశువుల కు నీరు తాగించడానికి వెళ్లిన రైతుకు నెమలిలో కింద పడిపోయి ఉన్నది చూసి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఫారెస్ట్ బీట్ అధికారి చందు సంఘటన స్థలానికి చేరుకున్నాడు. అప్పటికే ఆరు మృతిచెందగా ఒకటి తీవ్ర అస్వస్థతతో ఉంది. దానిని వెంటనే దుద్దెడ వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన కొద్దిసేపటికి మృతి చెందింది. విష గుళికలు తినడం వల్లనే చనిపోయి ఉంటాయని ఉంటాయని భావిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు పంచనామ నిర్వహించి చనిపోయిన నెమళ్లను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ఖననం చేశారు.

# కాంగ్రెస్‌తో సిపిం పొత్తు ఖరారు

**-పలు అసెంబ్లీ సీట్లలో అభ్యర్థుల వెల్లడి**
**-ఇరుపార్టీలు కలసి పోటీ చేయాలని నిర్ణయం**



**తరంగాలు-విజయవాడ,**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. అధికార వైసీపీని గద్దె దించి రాక్షస పాలనను అంతమొందించాలనే లక్ష్యంతో టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలు ఇప్పటికే కూటమిగా జట్టు కట్టాయి. ఈ క్రమంలో ఏపీలో కాంగ్రెస్, వామపక్ష పార్టీల మధ్య పొత్తు కుదిరింది. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధపడిన స్థితిలో వామపక్షాలు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాయి. పొత్తులో భాగంగా సీపీఎం తరపున ఒక ఎంపీ, 8 మంది ఎమ్మెల్యేలు పోటీ చేసేందుకు కాంగ్రెస్ తో ఒప్పందం కుదిరింది. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య, రంపచోడవరం కు లోతా రామారావు, నెల్లూరు సిటీకి మూలం రమేష్, కురుపాం (ఎస్టీ)కి మండంగి రమణ, గాజువాక నుంచి మరడాన జగ్గునాయుడు, విజయవాడ సెంట్రల్ కు చిగురుపాటి బాబురావు, గన్నవరం నుంచి కళ్లం వెంకటేశ్వరరావు, మంగళగిరికి జొన్నా శివశంకర్ పోటీ చేస్తుండగా పాణ్యం స్థానాన్ని పెండింగ్ లో ఉంచారు. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య బరిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం పోరాడేది తమ పార్టీ మాత్రమేనని ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నట్లు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తామంతా కలిసి పోరాటం చేస్తామని వెల్లడించారు. ప్రత్యేక హోదా విషయంలో వైఎస్ జగన్, చంద్రబాబు ఇద్దరూ విఫలమయ్యారని ఘాటుగా విమర్శించారు. ఈ క్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తుది జాబితాను ప్రకటించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. సిపిఐ(యం) రాష్ట్ర కమిటి సమావేశం వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. దీనికి పోలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరయ్యారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపి దాని మిత్ర పక్షాలైన టిడిపి, జనసేనలను, బిజెపికి కొమ్ముకాస్తున్న నిరంకుశ వైసిపిని ఓడిరచడానికి ఇండియా వేదిక పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చేసుకొని ఉమ్మడిగా పోటీ చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ చేసిన నిర్ణయం మేరకు సిపిఐ, కాంగ్రెసు పార్టీలతో చర్చల అనంతరం జరిగిన ఒప్పందం ప్రకారం ఆయా స్థానాలలో పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈాష్ట్రంలో ప్రధానమైన రెండు పార్టీలు, కూటములు బిజెపికి లొంగిపోయిన నేపథ్యంలో ప్రధానమైన ఆ రాజకీయ కర్తవ్య నిర్వహణలో ఇండియా వేదిక పార్టీలు ఐక్యంగా సర్దుబాటు చేసుకొని పోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. గతంలో సిపియం పది అసెంబ్లీ స్థానాలు ప్రకటించినప్పటికీ రాజకీయ ఆవశ్యకత రీత్యా కాంగ్రెసుతో పై ఒప్పందం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాపితంగా సిపిఐ(యం) శ్రేణులు ఇండియా వేదిక పార్టీలైన సిపిఐ(యం), సిపిఐ, కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రజానీకం ఓట్లు వేసి గెలిపించాలని వి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

**-ఇచ్చిన హామీలపై ప్రజల్లో వ్యతిరేకత**
**-బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు**



**తరంగాలు-హైదరాబాద**
అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోందన్నారు. కరువు, నీళ్ల అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. మజ్లిస్‌ను గెలిపించమని రేవంత్ రెడ్డి చెప్పారని కాంగ్రెస్ నాయకులే బాహాటంగా చెబుతున్నారన్నారు. మజ్లీస్‌కు సపోర్ట్ చెయ్యడం హనుమంతరావు లాంటి వ్యక్తులకు ఇష్టం లేదన్నారు. సొంత నేతల వలనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. అవినీతి పార్టీలకు కొమ్ము కాసే వ్యక్తులు జైళ్లలో ఉన్నారన్నారు. హామీల విషయంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అబద్దాలకు కాంగ్రెస్, అహంకారనికి బీఆర్ఎస్‌లు మారుపేరు అంటూ విమర్శలు గుప్పించారు. తనపై, తన ప్రభుత్వంపై కుట్ర జరుగుతుందని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ రిఫరెండంగా ప్రకటిస్తారా..! అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.

# పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ

**-సిఎం ఆదేశించినా కేవలం 30 రూపాయల పెంపు**
**-జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**తరంగాలు-హైదరాబాద్.**
పండించిన పంటకు గిట్టుబాట ధర రాకపోవడంతో దురదృష్టకరమని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం ఆదేశించినా క్వింటాల్‌కు రూ.30 మాత్రమే పెంచారని విమర్శించారు. ఒకటింటికి ప్రకటించాల్సిన ధరను ఐదింటికి ప్రకటించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు అన్యాయం జరిగిందని అధికారులు ఒప్పుకున్నారని చెప్పారు. వడ్లలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్కవ ధర ఇచ్చారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు గంఢ్ర వెంకట రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. జనగామలో 193 కొనుగోలు కేంద్రాలు పెట్టారని, అందులో ఒక్కటి కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ధాన్యం క్వింటాకు రూ.2500లకు కొంటామని రేవంత్ రెడ్డి చెప్పారని, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కనీస మద్దతు ధరకంటే రూ.700 తక్కువకు వడ్లు కొంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని మంత్రులు అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పోయిందని చెప్పారు. రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదు కాబట్టే రైతులు ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస మద్దతు ధరకు ధాన్యం మొత్తం కొనాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, ధాన్యం క్వింటాకు రూ.2200 చెల్లించాలని, రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి గింజా కొన్నామని, మద్దతు ధర ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత వల్ల వేల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని విమర్శించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మల్లు రవి

**- మద్దిమడుగు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**



**తరంగాలు- అచ్చంపేట**
పదర మండలం మద్దిమడుగు పుణ్యక్షేత్రమైన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం ఎమ్మెల్యే వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిలు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మద్దిమడుగు , మారేడుకు ఇప్పలపల్లి, చెన్నంపల్లి, చిట్లంగుంట్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ..వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన నల్లమల్ల ప్రజలకు చాలా సుపరిచితులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయినటువంటి డాక్టర్ మల్లు రవి నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు. కావున వచ్చే ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేయాలని పిలుపునిచ్చారు. మల్లు రవి గెలుపుతో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిజాంపేట నియోజకవర్గం అని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్లు రవి గెలుపుతో నదిపై బ్రిడ్జ్, మద్దిమడుగు ఇప్పలపల్లి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సాగునీరు, త్రాగునీరు సమస్యను, నెట్వర్క్ సమస్యను గెలిచిన మూడు నెలల్లోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇక్కడ మల్లు రవి గెలుపుతో కేంద్రంలో భావి భారత యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానిగా ఈ దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాడు. నాగర్కర్నూల్ నుంచి మల్లు రవి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463



## షారూఖ్‌తో కలసి పనిచేయడమంటే ఇష్టం: ప్రియమణి




షారుక్‌ఖాన్‌తో కలిసి పని చేసే అవకాశం రావాలేగానీ ఏదైనా వదిలేయడానికి సిద్ధమంటోంది సీనియర్ నటి ప్రియమణి. గతంలో 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో.. '1 2 3 4 గెట్ ఆన్ ది డాన్స్‌ఫ్లోర్' పాటలో షారుక్‌తో ఆడిపాడిన ప్రియమణి 'జవాన్' చిత్రంలో ఓ ముఖ్య పాత్రలో నటించింది. ఇటీవలే 'మైదాన్'తో అలరించిన ఈమె ఓ వేడుకలో మీడియాతో మాట్లాడుతూ.. షారుక్‌తో మళ్లీ కలిసి నటించాలనుందని మనసులో మాట బయట పెట్టింది. 'ఒకవేళ షారుక్ నన్ను పిలిచి 'రేపే వచ్చేయ్.. నాతో కలిసి పని చేయాలి' అని చెబితే వెంటనే వెళ్లిపోతా. నా చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ వదిలేస్తా. ఆయనతో కలిసి పని చేయడమే నాకు అన్నింటికన్నా ముఖ్యం' అంటూ ఉత్సాహంగా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కీలక పాత్రలో తెరకెక్కుతున్న 'ది ఫ్యామిలీమ్యాన్ 3' వెబ్‌సిరీస్ చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది.

## వార్-2 కోసం ముంబై చేరిన ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ , బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వార్ 2 . తారక్ ఈ సినిమాతో హిందీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. వార్ 2 షూట్ కోసం తారక్ ముంబైలో ల్యాండ్ కాగా.. తారక్ తన హెయిర్‌స్టైల్‌ను కవర్ చేస్తూ టోపీని పెట్టుకున్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా మరో ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వచ్చే మాస్ సాంగ్‌ను షూట్ చేయబోతున్నారట. అయాన్ ముఖర్జీ డిజైన్ చేసిన స్పెషల్ సాంగ్ త్వరలోనే షూట్ చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. హృతిక్, తారక్ సూపర్ స్టైలిష్ మాస్ డ్యాన్సర్లు అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వరల్డ్ క్లాస్ మెస్మరైజింగ్ సాంగ్‌ను ఎ÷-లాన్ చేశాడట.వార్ ఫస్ట్ పార్టులో హృతిక్, టైగర్ ష్రాఫ్ కాంబోలో ఇలాంటి సాంగ్ పెట్టారని తెలిసిందే. ఈ సారి వార్ 2లో రాబోయే పాట నెక్ట్స్ లెవల్‌లో ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ సినిమాను భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. యశ్ రాజ్ ఫిలింస్ స్టూడియోలో 10 రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ చిత్రంలో తన పాత్ర కోసం ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్‌తో రెండు వారాలపాటు ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడని ఇన్‌సైడ్ టాక్. వార్ 2లో తారక్ నెగెటివ్ షేడ్స్‌తో సాగే స్పై రోల్‌లో కనిపించనున్నాడని తెలుస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు వార్ 2 కావడం విశేషం.

## కార్తికేయ మూవీ భజే వాయువేగం



ఆర్‌ఎక్స్ 100 ఫేం కార్తికేయ డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంఛ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఖరారు చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.




## ఓటిటిలోకి వచ్చేసిన గామి

విశ్వక్ సేన్, చాందినీ చౌదని హీరో హీరోయిన్లుగా విద్యాధర్ కాగిత దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గామి' . కార్తిక్ శబరీష్ నిర్మాతగా వచ్చిన ఈ మూవీకి నరేష్ కుమరన్ సంగీతాన్ని అందించారు. మార్చి 8న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ఏప్రిల్ 12 నుంచి జీ5 ఓటీటీ లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ స్నో కింగ్‌డమ్ లో మీడియాతో ముచ్చటించింది. స్నో కింగ్‌డమ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించటం ఇండియాలోనే ఇదే తొలిసారి. దీంతో మరోసారి ఈ సినిమా వార్తలలో హైలెట్ అవుతోంది. ఈ కార్యక్రమంలో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఇంత తక్కువ ఉష్ణోగ్రతలో ఇలా స్నో కింగ్‌డమ్‌లో నిర్వహించాలనే ఐడియా అంతా కూడా జీ5 టీమ్‌దే. ఇలాంటి ఐడియా నాకు ఎందుకు రాలేదని అనుకుంటున్నాను. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని కూడా ఇలా చలిలోనే చేసేవాడ్ని. గామిలాంటి సినిమాలకు మామూలుగా అవార్డులు, ప్రశంసలు వస్తుంటాయి.. కలెక్షన్లు రావని అంతా అనుకుంటారు. కానీ ఇది నా కెరీర్‌లో బి÷-గగెస్ట్ ఓపెనింగ్స్, కలెక్షన్లను సాధించింది. గామిలో కమర్షియల్ అంశాలేవీ ఉండవు. అయినా ఆడియెన్స్ చాలా బాగా ఆదరించారు. వారణాసిలోని ఘాట్‌లో శవాలు కాలుతున్నా కూడా ఓ 20 నిమిషాలు షూట్ చేశాం. చావుని వాళ్లు సెలెబ్రేట్ చేసుకున్నారు. అప్పుడు నాకు జీవితం చాలా చిన్నది అనిపించింది. ఇలాంటి కథను నమ్మాలి. నాకు పెద్ద రిస్క్ అనిపించలేదు. ఓ ఎలాప్ సినిమాను తీయడం కంటే.. ఇలాంటి కథను నమ్మడం బెటర్. 'గామి'ని థియేటర్లో అందరూ చూశారు. మాకు మంచి రివ్యూలు ఇచ్చారు. ఓటీటీలోనూ మా చిత్రాన్ని ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.డైరెక్టర్ విద్యాధర్ కాగిత మాట్లాడుతూ.. థియేటర్లో మా సినిమా కొంత మందికి అర్థం కాలేదనే కంప్లయింట్స్ వచ్చాయ్. ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. మూడు నాలుగు సార్లు చూస్తే మా థీమ్ ఏంటి? మా కాన్సెప్ట్ ఏంటి? అన్నది అందరికీ ఈజీగా అర్థం అవుతుంది. మేం ఎప్పుడూ ఈ సినిమా కోసం లెక్కలు వేసుకోలేదు. చిన్నా, పెద్దా.. బ్జడెట్ అంటూ ఇలా లెక్కలేసుకుండా సినిమా తీశాం. అందరూ వీక్షించండని కోరారు.



## అవకాశాలను సృష్టించుకోవాలి

వైవిధ్యమైన కథాంశాలతో సినిమాలు చేస్తూ హిందీ చిత్రసీమలో ప్రత్యేకతను చాటుకుంటున్నది కృతిసనన్. ఇటీవల విడుదలైన 'ది క్రూ' చిత్రంతో ఈ భామ మంచి విజయాన్ని దక్కించుకుంది. ఆమె నటిస్తూ నిర్మాణ బాధ్యతలు చేపట్టిన 'దో పత్తి' చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా నిర్మాతగా తన అనుభవాలను పంచుకుంది కృతిసనన్. సినీ రంగంలోకి అడుగుపెట్టినప్పుడే ఏదో ఒక రోజు నిర్మాతగా మారాలని నిర్ణయించుకున్నానని చెప్పిందీ భామ. సినీ రంగంలో అవకాశాలు ఎవరూ ఇవ్వరని, మనమే సృష్టించుకోవాలని సలహా ఇచ్చింది. "మిమి' సినిమా షూటింగ్ టైమ్‌లోనే 'దో పత్తి' స్క్రిప్ట్ విన్నా. మిస్టరీ థ్రిల్లర్ కథాంశంతో అద్భుతంగా అనిపించింది. నా హృదయానికి ఎంతో దగ్గరైంది. కథలో నేనే కొన్ని మార్పులను సూచించాను. సినీ రంగం సృజనాత్మకతతో కూడుకున్నది. ఇక్కడ ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలి. అవకాశాలను కూడా మనమే సృష్టించుకోవాలి' అని కృతిసనన్ చెప్పింది. తాను కామెడీ సినిమాలను బాగా ఇష్టపడతానని, అలాగే ఓ స్వచ్ఛమైన ప్రేమకథలో నటించాలని ఎప్పటినుంచో అనుకుంటున్నానని కృతిసనన్ పేర్కొంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**